www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 1 ఏప్రిల్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు నగరంలోని ఆర్‌టిసి ఆవరణలో ఎపిపిటిడి (ఎపిఎస్ ఆర్‌టిసి) ఆల్ అసోసియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో యామిని న్యూరో కేర్ వైద్యశాల డాక్టర్ అద్దెపల్లి యామిని పాల్గొని ఆర్‌టిసి సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు ఆమె మాట్లాడుతూ పక్షవాతానికి గురయ్యే ముందు కనిపించే లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తలనొప్పి, మైగ్రేన్, దీర్ఘ కాలిక నొప్పులు, నరాల బలహీనత,రక్తపోటు, విష్ణురాలు తదితర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యసేవలు అందించారు. ఆర్‌టిసి యూనియన్ ఎన్ఎంయూ నాయకులు కట్టా సుబ్రహ్మణ్యం, కె.జయరామయ్య, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఒ.వి.ప్రసాద్, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఎస్‌కె మునీర్‌బాషా, బిఎంఎస్ నాయకులు చిన్న అబ్బయ్య ఉన్నారు.



వైద్యసేవలందిస్తున్న దృశ్యం

సాయిరెడ్డి రాజకీయ వ్యూహాలు..!

కందుకూరు, కావలిలో సర్దుబాట్లు - వైసిపికి మరమ్మతులు చేయగలరా..

వైసిపికి నెల్లూరు జిల్లాలో రాజకీయంగా పెద్ద దెబ్బతగిలిన విషయం తెలిసిందే. రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే ఒకే సారి, ఒకే జిల్లాలో అధికారపార్టీ నుంచి ముగ్గురు ఎంఎల్‌ఎలు ప్రతిపక్షపార్టీలోకి వెళ్లారు. రాష్ట్రంలోనే వైసిపికి బలమైన జిల్లాల్లో నెల్లూరు ఒకటి. ఎన్నికల షెడ్యూల్ వచ్చే వరకు వైసిపి పరిస్థితి దయనీయంగా ఉంది. ఇటీవల ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. చావుదెబ్బ తప్పేసి, కన్నుతొట్టబద్దల పరిస్థితి ఏర్పడింది. వేమిరెడ్డితోపాటు జిల్లాలో అనేక మంది వైసిపిని వీడారు. ఈ పరిస్థితుల్లో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యూహాత్మకంగా నెల్లూరువాసి, విజయ సాయిరెడ్డిని ఇక్కడ ఎంపి అభ్యర్థిగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జిల్లాలోని పెద్దతిన్న పార్టీని గాడితో పెడుతున్నారని ఆపార్టీ నేతలంటున్నారు. కందుకూరు, కావలి , నెల్లూరు నగరం, , నెల్లూరు రూరల్లో కొందరు ముఖ్యనేతలను పార్టీలోకి తీసుకొచ్చి కసరత్తు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇది ఏ మేరకు విజయవంతం



కందుకూరు ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డి, వైసిపి అభ్యర్థి తరుపున ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రంలోనే అధికార వైసిపికి చావు దెబ్బతగిలింది. నెల్లూరు జిల్లాలోనే. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కారణంగానే ఎంఎల్‌ఎలు ఆపార్టీని వీడారని సమాచారం. ముగ్గురు ఎంఎల్‌ఎలు, ఎంపి పార్టీని వీడగా, ఇద్దరు ఎంఎల్ ఎలు, ఎంపికి మళ్లీ టిడిపి టికెట్ కేటాయించింది. వైసిపి నేతలు పార్టీలో నెలకున్న పరిస్థితుల్లో డీలా పడిన విషయం తెలిసిందే. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసిపి రాజీనామా చేసి, టిడిపిలో చేరిన తరువాత వైసిపి దెబ్బతీయడానికి రాజవ్యూ హరచన చేశారు. కోవూరులో తన సతిమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి టికెట్ ఇప్పించుకోవడంతోపాటు, ఉదయగిరి, నెల్లూరు, కావలి, సర్వేపల్లి తదితర నియోజ కవర్గాల్లో వైసిపి నేతలను తనతోపాటు తెచ్చుకున్నారు. వైసిపిలో రెండో స్దానంలో ఉన్న విజయసాయిరెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ వ్యూహంలో భాగంగానే నెల్లూరు ఎంపి అభ్యర్థిగా పంపారని తెలుస్తోంది. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం తాళ్లపూడి గ్రామానికి చెందిన వ్యక్తి కావడం, ఇక్కడే చదువుకోవడం, ఉద్యోగం చేయడం, స్దానికంగా బంధువులు ఉండడంతో తాను నెల్లూరు వాడినే నంటూ ప్రచారం చేసుకుంటున్నారు. పార్టీపై అసంతృప్తితో ఉన్ననేతలను బుజ్జగించి తనవైపు తిప్పుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వైసిపి ఎంఎల్‌ఎల అభ్యర్థులు తమ నియోజకవర్గాలపై దృష్టి ప్రచారం చేసుకుంటుండగా, విజయ సాయిరెడ్డి జిల్లాలో తన రాజకీయ ఎత్తుగడలు, జిమ్మక్కులు చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా తిరుగుతూ ఆపార్టీ నేతలు, కార్యకర్తల్లో ఉత్సహం నింపుతున్నారు.

అసమ్మతి నేతల బుజ్జగింపులు...!

వైసిపి అధినేత తీరుపై అగ్రహంతో ఉన్న నేతలను విజయసాయిరెడ్డి బుజ్జగింపులు చేస్తున్నారు. 'మాకొద్దు మా కొద్దు అంటూ చెప్పినా వారి ఇళ్లకు వెళ్లి మరీ ప్రాధేయపడు తున్నారు. కందుకూరు ఎంఎల్‌ఎ ఎం మహీధర్‌రెడ్డి ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వనని తెగిసి చెప్పినా పట్టువీడకుండా ఆయన ఇంటికి తిరిగి బుజ్జగించారు. అల్లూరు మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీచేయడానికి సిద్ధమ య్యారు. నెల రోజుల నుంచి ప్రచారం చేసుకుంటున్నారు. ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించారు. ఏం చెప్పారో , ఏం చేశారో తెలియదు కాని, విష్ణువర్ధన్‌రెడ్డి టిడిపికి రాజనామా చేసి, వైసిపిలో చేరుతానని ప్రకటించారు. కావలి నియోజకవర్గంలో సస్పెండ్‌లో ఉన్న ఎం. సుకుమార్‌రెడ్డిని మళ్లీ పార్టీలోకి తీసుకొచ్చి ఎంఎల్‌ఎలతో కలిపారు. నెల్లూరు నగరం, రూరల్ నియోజవర్గంలోనూ తాయిలాలు ప్రకటించింది,. బుజ్జగింపులు చేసి విజయసాయిరెడ్డి తన వైపు తిప్పుకుంటున్నారు. ఎన్నికల్లో గెలుపు ,ఓటములు ఎలా ఉన్నాప్పటికీ పార్టీని గాడిలో పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని నేతలంటున్నారు. ఏం జరుగుతుందో చూడాలి .



అల్లూరు మాజీ ఎంఎల్‌ఎ విష్ణువర్ధన్‌రెడ్డిని పార్టీకి మద్దతు పలకాలని కోరుతున్న విజయసాయిరెడ్డి (ఫైల్)

నేతలకు తాయిలాలు...!

మళ్లీ పార్టీ అధికారంలో వస్తుందని, మీ భవిష్యత్ నేను చూసుకుంటానని అసమ్మతి నేతలు,ఇతర పార్టీ నేతలను విజయసాయిరెడ్డి తాయిలాలు ప్రకటిస్తున్నట్లు సమాచారం. పెద్ద ఎత్తున హామీలు గుప్పిస్తున్నారు. నెల్లూరు ప్రజలపైనా వరాలు జల్లులు కురిపిస్తున్నారు. విశాఖపట్నం తరువాత అంత అభివృద్ధి చేస్తామని చెబుతోన్న ఆయన ఇప్పటి వరకు నెల్లూరులో ఏం చేశారో చెప్పడం లేదు. విశాఖపట్నంలో ఏ అభివృద్ధి చేశారో కూడా చెప్పకుండా హామీలు గుప్పిస్తున్నారు. విజయ సాయిరెడ్డి తాయిలాలు, హామీలకు తలొగ్గిన కొందరు నేతలు వైసిపి పట్ల ఆకర్షణ పడుతున్నారు. మరికొన్ని రోజుల్లో పోలింగ్ జరగనుండడంతో అప్పటికి ఎన్ని వ్యూహాలు, ఎత్తుగడలు, తాయిలాలు, ఉంటాయో చూడాలి.

'ఇండియా' కూటమి అభ్యర్థులను ఆదరించండి..!

సిఐటియు రాష్ట్ర పధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు



మాట్లాడుతున్న సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి-నెల్లూరు : కార్మిక వర్గం వెన్నంటి ఉంటూ పోరాటాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొని మద్దతు ఇస్తున్న వామపక్ష పార్టీలను ఆదరించాలని, రానున్న ఎన్నికల్లో ఇండియా పార్టీల కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించుకోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని, ఇది ఎన్నికల కాలమని, కార్మిక వర్గం ఎవరి పక్షాన ఓటు వేయాలి, ఎవరికి అనుకూలంగా ఉండాలి అనేటటువంటిది ఈ రోజు కార్మిక వర్గం తీవ్రంగా చర్చిస్తుందన్నారు. గత 10 ఏళ్ల కేంద్రంలో అధికారంలో ఉన్న మోడి ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానలను అమలు చేసిందన్నారు. మూడు రైతు నల్ల చట్టాలను అమలు చేసే ప్రయత్నం చేసిందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల పేరుతో కార్మికుల హక్కులన్నింటినీ పిండేసి కార్మికులను బానిసల్లాగా పని చేయించాలని ప్రయత్నిం చేసిందన్నారు. కేంద్రం అవలంభించిన విధానాలన్నీ కార్మికులకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీలు నూటికి నూరు శాతం బిజెపి విధానాలను అమలు చేస్తున్నాయన్నారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లుకు అనుకూలంగా రాష్ట్రానికి చెందిన 25 మంది పార్లమెంట్ సభ్యులు ఓట్లు వేశారన్నారు. అందువల్ల బిజెపిని ఓడించాలని, ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న పార్టీలను, తొత్తులుగా వ్యవ హరిస్తున్న వారిని ఓడించాలని కార్మిక వర్గం తరపున తాము పిలుపు నిస్తున్నా మన్నారు. కనీస వేతనం అనేది లేదని, వేతనాలు అమలు చేయకుండా అడ్డుపడే విధానాలు అమలు చేశారన్నారు. నూతనంగా ఎటువంటి ఉద్యోగ నియామకాలు జరపకపోగా, పర్మినెంట్ నియామకాలు అన్నదే లేవన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాలను అమలు చేస్తున్నాయన్నారు. జిల్లాలోని నగర నియోజ కవర్గం నుంచి వామపక్షపార్టీలకు చెందిన అభ్యర్థి గెలపునకు కార్మిక, కర్షక వర్గాలు పనిచే యాలన్నారు. వామపక్ష పార్టీల అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే కార్మిక గళాన్ని ప్రభుత్వానికి వినిపించడం సాధ్యమౌతుందన్నారు. కార్మికులు చేస్తున్న పోరాటాన్ని సమర్ధిస్తూ యాజమాన్యాలను, ప్రభుత్వాలను ప్రశ్నించే వారు కావాలని, ఆ విధంగా ప్రశ్నించేందుకు వామపక్షపార్టీ అభ్యర్థిని గెలిపిం చాలన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి ప్రసాదు, కె.అజయ్‌కుమార్, జి.నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు షేక్ రెహనాబేగం పాల్గొన్నారు.

సిపిఎం అభ్యర్థిని గెలిపించండి..!

53,54 డివిజన్లలో ప్రచారం



ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు : కేంద్రంలోని బిజెపికి వంత పాడుతున్న వైసిపి, టిడిపి, జనసేనలను ఓడించాలని, సిపిఎం అభ్యర్థిని ఆదరించాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిం చారు. ఆదివారం నగర నియోజకవర్గ పరిధిలోని 53 54 వ డివిజన్ శాఖ లా పరిధిలోని భగత్ సింగ్ కాలనీ, టిడ్కో ఇల్లు, జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం అనునిత్యం ప్రభుత్వంతో పోరాటం చేసే వామపక్షపార్టీలను ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలన్నారు. భగత్ సింగ్ కాలనీ ఏర్పాటు చేయడంలో సిపిఎం పార్టీ పాత్ర గణనయమైందన్నారు. ఈ కాలనీలో అనేక మౌలిక వసతులు కల్పన కోసం సిపిఎం పార్టీ అనేక కార్య క్రమాలు నిర్వహించడంలో కీలకభూమిక పోషించి నదన్నారు. వరదలు వచ్చినప్పుడు కరోనా టైం లో స్థానికంగా ఉన్నటువంటి శాఖ పరిధిలో అనేక కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను ఆదుకున్నా మన్నారు. ఈ కాలనీకి ఆనుకొని ఉన్న పెన్నానదికి రివిట్మెంట్ పనులు పూర్తి చేసి ప్రారంభిం చాలన్నారు. ఈ ప్రాంతంలో ఇళ్లకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని, 53,54 డివిజన్ల పరిధిలో ప్రభుత్వ బ్యాంకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు పం పిణీ చేసి మౌలిక వసతులు కల్పించాలని అనేక రకాలుగా కార్యక్ర మాలు నిర్వహించామన్నారు. జనార్దన్ రెడ్డి కాలనీ ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని, అనేక సమస్యలు పరిష్కరించడంలో పార్టీ ప్రజల వెంట ఉండి సాధించామన్నారు. గతం లో ఇక్కడ కార్పొరేటర్ గా పోటీ చేసిన నన్ను ఈ కాలనీ ప్రజలు 1100 ఓట్ల మెజార్టీతో గెలిపించార ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజల కోసం కార్మికుల కోసం ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాటం చేస్తున్న వామపక్షాలు కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు , నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, నరసింహా, శాఖ కార్యదర్శి నక్కా వెంకటేశ్వర్లు, సభ్యులు బయ్యన్న, శ్రీనివాసులు, శాఖ సభ్యులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలోని చెన్నారెడ్డి పల్లిలో బెల్ట్ షాపుపై శనివారం పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 25 మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకొని ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ డి.రామకష్ణ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతేక నిఘా పెట్టామని అన్నారు.ఎటువంటి సమాచారం అయినా 9440700007 నంబర్ కు ఫోన్ ద్వారా ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. రైటర్ సుబ్బారావు , సిబ్బంది షరీఫ్ , రమేష్ పాల్గొన్నారు.

ఆహార ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : యాచుకులకు చీరలు దుప్పట్లు భోజనం ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు.కందుకూరు ఆర్టీసీ బస్ డిపో గుండం కట్ట ప్రాంతంలో ఉన్న యాచకులకు నిరాశ్రయులకు జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు , వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది.సవా సమితి ప్రధాన కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడుతూ ఈస్టర్ పండుగ సందర్భంగా యాచకులకు చీరలు, దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు , వాటర్ బాటిల్స్ ఆదివారం పంపిణీ చేశామని తెలిపారు. అధ్యక్షుడు చనమాల శ్రీనివాసరావు ప్రేమ్ బాబు విశ్వచందన్ వేణుబాబు తేజ మల్లికార్జున్ రావు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల సన్నాహక సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు దామ మల్లేశ్వరరావు సూచనలు మేరకు 24వ వార్డు 125వ పోలింగ్ బూత్ సన్నాహక సమావేశం వార్డు అధ్యక్షుడు మధిర మధు అధ్యక్షతన ఆదివారం జరిగింది. కందుకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరావుని ప్రకటించడం పట్ల కమిటీ సభ్యులు చంద్రబాబు నాయుడుకి కతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రధాన కార్యదర్శి మురళీకష్ణ, గుర్రం శ్రీకాంత్, జమీల్, పెద్ద మస్తాన్, షేక్ బాచి, భీమరాజు,మణికంఠ, వెంకటేశ్వర్లు పాపయ్య పాల్గొన్నారు

'ఇంటూరి' ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు పట్టణం కోటకట్ట వీధిలోని జామియా మసీదులో ఆదివారం సాయంత్రం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రంజాన్ మాసం సందర్భంగా, ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు జామియా మసీదుకు వెళ్లి వారితో కలిసి దువా చేశారు. ఉపవాస దీక్ష ముగిసిన తర్వాత ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మసీదుకు సంబంధించిన పలు సమస్యలను ముస్లిం మత పెద్దలు నాగేశ్వరావు దష్టికి తెచ్చారు. సయ్యద్ సుల్తాన్, షేక్ మున్నా, షేక్ నజీర్, సయ్యద్ జహీర్, సయ్యద్ ఖాదర్ వలీ, షేక్ సలాం, రూబీ ఫిరోజ్, నాయబ్ రసూల్, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు సంక్షేమం చేసింది మేమే ..

వైసిపి నగర అధ్యక్షులు 'సన్నపురెడ్డి'



మాట్లాడుతున్న సన్నపురెడ్డి పెంచలరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రజలకు సంక్షేమ పధకాలు అందించిన ప్రభుత్వం తమదేనని వైసిపి నగర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి అన్నారు. ఆదివారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి నేతలు కొందరు ఎంపి విజయ సాయిరెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వంలోనే కొన్ని కంపెనీలకు అనుమతి ఇచ్చారన్నారు. వ్యాపారాలు చేసుకొని తమ నేత రాజకీయాల్లోకి వచ్చారని, సంపాదించుకోడానికి కొందరు రాజకీయాల్లో వస్తున్నారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి టిప్పర్ డ్రైవర్‌కు ఎంఎల్‌ఎ టికెట్ ఇచ్చారన్నారు. దీనిని కూడా టిడిపి నేతలు విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఏపిలో వికలాంగులు, వృద్దులు పింక్షన్లు కావాలంటే మండుడెండల్లో ఉండే పరిస్దితులుండేవన్నారు. ఆ పరిస్దితులను తమ ప్రభుత్వం మార్పు చేసిందన్నారు. అవ్వా, తాతలకు పింక్షన్లు నిలుపుదల చేశారన్నారు. ప్రజలకు సహాయం చేయకుండా, అడ్డుకుం టున్నారన్నారు. ఏపిని అప్పులు చేశారని విమర్శలు చేస్తున్నారని, రూ 2.35 లక్షల కోట్లు చంద్రబాబు నాయుడు అప్పులు చేసి, జగన్‌కు అప్పగించారన్నారు. 17 మెడికల్ కాలేజ్‌లు, పిహెచ్‌సిలు, పాఠశాలను తమ ప్రభుత్వం నిర్మించిందన్నారు. రూ 4.25 లక్షల కోట్లు నేరుగా పేద ప్రజలకు అందించారన్నారు. గత ప్రభుత్వం కన్నా ఎంతో మంచిగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. నెల్లూరు నగరంలో జరిగిన అబివృద్ధి తమ ప్రభుత్వంలో జరిగిందన్నారు. 26వ డివిజన్‌లో రామచంద్రయ్య అనే కురగా యలు వ్యాపారికి రూ 12.49 లక్షలు సాయం చేసిందని చెప్పారు. విలేకర్ల సమావేశంలో వైసిపి నేత యేసునాయుడు ఉన్నారు.

డంపింగ్ యార్డు తరలింపులో నిర్లక్ష్యం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని గుర్రంవారిపాలెం ప్రాంతానికి సమీపంలో ఇళ్లకు దగ్గరగా ఉన్న డంపింగ్ యార్డ్ నుంచి రెండు రోజుల నుంచి పొగ, దుమ్ము వస్తూ స్థానికులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ముఖ్యంగా చిన్నారులు, వద్దులు కాలుష్యంతో అల్లాడిపోతున్నారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఉదయం డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడి వారి బాధలు విన్నారు. అక్కడినుంచి మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడారు. తరచుగా ఇక్కడ చెత్త తగలబడుతుండడం వల్ల వచ్చే పొగతో ఈ ప్రాంత వాసుల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, ప్రస్తుతం డంపింగ్ యార్డ్ చుట్టూ ఇళ్లు ఎక్కువగా ఏర్పాటు కావడం వల్ల డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి పట్టణం వెలుపలకు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. చెత్త డంపింగ్ కు వేరేచోట స్థలం కేటాయించినా ఇంకా ఎందుకు తరలించలేదని నాగేశ్వరరావు ప్రశ్నించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు.నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకి చెత్త సమస్య తీవ్రమవుతున్నా ఐదేళ్ల నుంచి వైసీపీ ప్రభుత్వం అసలు పట్టించుకోలేదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజల ప్రాణాలు అంటే ప్రభుత్వానికి లెక్కలేకుండా పోయిందని, ఇది ఒక చెత్త ప్రభుత్వమని నాగేశ్వరరావు విమర్శించారు. చెత్త మీద పన్ను వేయడమే కాక, అదే చెత్తతో ప్రజల జీవితాలతో ఆడుకుం టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొద్ది రోజుల్లోనే డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి తరలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నాగేశ్వరరావు వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధు, గుర్రం మాల్యాద్రి, గుర్రం మల్లికార్జున, చుండూరి శ్రీను, సవిడిబోయిన వెంకటకష్ణ, షేక్ మున్నా, రూబీ ఉన్నారు.



వైసిపి ప్రచారం

ప్రజాశక్తి -పొదలకూరు : మంత్రి కాకాణి కాకాణి పూజిత ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఆదివారం ఆమె స్థానిక మారుతీనగర్‌లో ఇంటింటికి వెళ్లి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగవరపు లక్ష్మీ కళ్యాణి, మదిరెడ్డి రమణారెడ్డి, షేక్ అంజాద్, ఆకులూరు హేమంత్ కుమార్, బొల్లినేని భారతమ్మ, దాదిబత్తిన విజయ భాస్కర్ రెడ్డి, బసవనూరు హరి, ప్రసాద్ ఉన్నారు.



ప్రచారం చేస్తున్న కాకాణి పూజిత

ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన 'బుర్రా'

ప్రజాశక్తి-కందుకూరు : ఈస్టర్ పర్వది నాన్ని పురస్కరిం చుకుని ఆదివారం కందు కూరు జెడి బిఎం చర్చిలో ఈస్టర్ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలో బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొ న్నారు. ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీ యమన్నారు. సంఘ కాపరి దువ్వూరి యాకోబు ఈస్టర్ శుభా కాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం అందించారు.

'ఆక్స్‌ఫర్డ్'లో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం పామూరు రోడ్డులో ఉన్న బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్లో శనివారం రాత్రి ప్రైమరీ విద్యార్థుల 10 వ వార్షికోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్,నేషనల్ మెమరీ చాంపియన్,చైల్డ్ ఎడ్యుకేషన్ ఫ్యామిలీ కౌన్సిలర్ రాజ్ 'పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పిల్లల్ని తల్లిదండ్రులు ఎలా పెంచాలి,పిల్లలతో తల్లితండ్రులు ఎలా ప్రవర్తించాలి,నేటితరం పిల్లలు నేర్చుకోవాల్సిన విషయాలను తెలియపరిచారు. విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



వేడుకల్లో మాట్లాడుతున్న వక్తలు



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎస్టి కుటుంబాల వారు ఆదివారం టిడిపిలో చేరారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో, నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో కండువాలు కప్పుకోగా నాగేశ్వరరావు వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్కంరాజు నరేష్, నాయకులు సుధాకర్ వర్మ, కాకర్లపూడి నాగరాజు, గొల్లపూడి సత్య ప్రభాకర్ ఎండ్లూరి సాతనియల్, కుమ్మరి రవి, దొనెంపూడి నరసింహం అదేవిధంగా కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో కందుకూరు మండలం పాలూరు గ్రామానికి చెందిన వల్లంరెడ్డి చంద్రారెడ్డి వైసిపిని వీడి కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరె వినోద్ కుమార్ రెడ్డి, నాయకులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి, ఆళ్ల హరికష్ణరెడ్డి, గోనుగుంట వీరబ్రహ్మం, బుస్సారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాదెళ్ల వెంకట సుబ్బారావు, రవి ఉన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి

వేమిరెడ్డి , పొంగూరు

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

ఆర్యవైశ్యులను గుర్తుపెట్టుకుంటామని అధికారంలోకి వచ్చాక ఆ వర్గానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని నెల్లూరు పార్లమెంట్ టిడిపి కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సిటీ టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ఆర్యవైశ్యులు ప్రత్యేక గౌరవం ఉందన్నారు. ఆర్యవైశ్యులు ప్రధానంగా నీతినిజాయితీగా ఉంటారని, భయం భక్తి కలిగిన వారు ఆర్యవైశ్యులని కొనియాడారు. తనకు ప్రత్యేకంగా ఆర్యవైశ్యులంటే ప్రత్యేక అభిమానమని చెప్పారు. 2019 ఎన్నికల్లో అవగాహన లేకపోవడం వల్లనే నారాయణను గెలిపించుకోలేకపోయారని విచారం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా నారాయణ ఓ సిస్టమ్‌ను ఫాలో అవుతూ రాజకీయాలు చేస్తుంటారన్నారు.ఈ ఎన్నికల్లో ఒక్క ఓటు కూడా చేజారకూడదని, ప్రతి ఓటు మనకు ముఖ్యమన్నారు. తామెప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రశాంత వాతావరణం కోరుకుంటారని తెలిపారు. వ్యాపారులు చేసుకుని జీవించే ఆర్యవైశ్యులకు భద్రత, భరోసాతో పాటు ఆర్థికంగా చేయూతనివ్వాల్సిన అవసరముందన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ఆదేశాల మేరకు దేశవిదేశాల్లో తిరిగినప్పుడు పలు విషయాలను గమనించానన్నారు. ఆయా దేశాల వారితో సమావేశమైనప్పుడు వారు ప్రధానంగా రెండు విషయాలను ప్రస్తావిస్తారని, వాటిలో ఒకటి ప్రశాంతవాతావరణం గురించి కాగా, రెండవది కేంద్రంతో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, సిటీ ఎమ్మెల్యే తనకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఆర్యవైశ్యులను కోరారు. టీడీపీ ప్రభుత్వం రాగానే అటు కేంద్ర, ఇటు రాష్ట్ర నిధులతో నెల్లూరును స్మార్ట్ సిటీగా మారుస్తామని హామీ ఇచ్చారు.



సమావేశంలో మాట్లాడుతోన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పక్కన నారాయణ



పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి

కావలి ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో ఆదివారం నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ఎ.మహేంద్ర రెడ్డి నెల్లూరు వారి సౌజన్యంతో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్.ఖాదర్‌బీ ఆధ్వర్యంలో మై భారత్ –స్వచ్ఛ భారత్ అంశంలో భాగంగా వసతి గృహ విద్యార్థినులకు, "మన పరిసరాలు, శుభ్రత–పరిశుభ్రత, పర్యావరణ, పరిరక్షణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ విద్యార్థినులు, భావిభారత పౌరులని, మీరు బాల్యదశ నుండే పాఠశాలలు, వసతి గృహాలు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛ భారత్‌లో, భావిభారత పౌరులు ముఖ్యమైన పాత్రపోషించాలని, బాధ్యత ఉందన్నారు. పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు" పర్యా వరణ, పరిరక్షణకు విద్యార్థులు, బాధ్యత వహించాలని కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా, రత్నమ్మ ఫౌండేషన్ ఎంఎన్.ప్రసాదరావు, ఆదర్శాంధ్ర సేవాట్రస్ట్ దామ మధుసూదన్‌రావు, ఘంటసాల రామచంద్రయ్య, టైం టు హెల్ప్ నందిపాటి రమేష్, వసతి గృహ సంక్షేమాధికారి నాగేశ్వరి, హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు టిడిపి కార్యకర్తలు మైనార్టీ నాయకులు మాజీ జెడ్‌పిచైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, బొమ్మిరెడ్డి తారక్‌నాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ బిజెపితో టిడిపి పొత్తు పెట్టుకోవడంతో మైనార్టీ నేతల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. కొత్తగా బిజెపి సిఎఎ యాక్ట్‌ను కొత్తగా అమలు చేసిందని, దానివల్ల మైనారిటీలకు ఎంత ఇబ్బంది జరుగుతుందో వాళ్ళు గమనిస్తున్నారన్నారు. దాంతో పలువురు మైనారిటీలు పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చేసుకుంటే ప్రజలందరికీ మంచి జరుగుతుందన్నారు. 2024లో 175 స్థానాలూ సాధించేందుకు ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో ప్రజలందరికీ మంచి జరుగుతుందని వైసిపి వైపునకు అందరూ వస్తున్నారని తెలిపారు.



వింజమూరులో వైసిపిలో చేరిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

వింజమూరు మండలం, కాటేపల్లి పంచాయతీ వన్నూరప్పపాళెంలో టిడిపి శ్రేణులు వైసిపిలో చేరికతో టిడిపి ఖాళీ అయినట్లు నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి ఆయన నివాసానికి వందలాది మంది వన్నూరప్పపాళెం ప్రజలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేమంతా మీతోనే మీ గెలుపు ధ్యేయంగా కృషి చేస్తామని హామీనిచ్చారు. అనంతరం ఎంఎల్ఎ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి వారికి వైసిపి కండువాలు కప్పి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరినీ ఆకర్షితులను చేస్తుందన్నారు. అందులో భాగంగానే చంద్రబాబు నాయుడు మోసపూరిత మాటలకు మోసపోకుండా వైసిపి తీర్థం పుచ్చుకోవడం సంతోషదాయకమని సాగరంగా పార్టీలోకి ఆహ్వానించి భాధ్యతగా పనిచేసి తనను గెలిపించాలని కోరారు.




చర్చలు జరుపుతున్న వైసిపి నేతలు

వైసిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎంపిపి మూలె పద్మజా వినయ్‌రెడ్డి నివాసంలో ఆదివారం మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి నియోజకవర్గం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి మండల ముఖ్య నేతలతో సుదీర్ఘ చర్చలు చేశారు. ఈ సందర్భంగా మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డిని, నియోజవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపే ధ్యేయంగా మండల నాయకులు కార్యకర్తలు ఐక్యం కావాలన్నారు. ఈ ప్రాంతం గెలుపు జగన్‌మోహన్ రెడ్డి ఆశించినంట్లుగా, ఆయనకు కానుకగా ఇవ్వాలని ఆయన నాయకులకు పిలుపునిచ్చారు. నేటి నుండి చేపట్టే కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించినట్లు ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



నూతన దంపతులకు మేకపాటి ఆశీర్వాదం

ప్రజాశక్తి-ఉదయగిరి

బిజ్జంపల్లి గ్రామంలో జెడ్‌పిటిసి మోడి రామాంజనేయులు అన్న కుమార్తె వివాహానికి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, యువనేత భవిష్యత్తు తరాల ఆశాకిరణం మేకపాటి అభినవ్ రెడ్డి పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఆదివారం మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి గ్రామంలో జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులుతో మేకపాటి కుటుంబ సభ్యులు కలిసి వివాహ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వారివెంట జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయసింహ రెడ్డి, ఎంపిపి మూలె పద్మజ వినయ్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజులు తాజుద్దీన్, మండల నాయకులు పాల్గొన్నారు.

కంపసముద్రంలో 'రచ్చబండ'

ప్రజాశక్తి-మర్రిపాడు



మాట్లాడుతున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి

మండలంలోని చాబోలు, కంపసముద్రం గ్రామాల్లో ఆదివారం ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి ముచ్చటించిన మాజీ ఎంపి మేకపాటి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి, సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రజలందరి కోసం సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశారని, మెట్ట ప్రాంతవాసుల లబ్ది కోసం తాము కోరిన వెంటనే హైలెవల్ కెనాల్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం ఆయన ప్రారంభిస్తే ఆయన తనయుడు టన్నెల్ పూర్తి చేసి ప్రజలకు సాగునీటిని, తాగునీటిని అందించారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అప్పట్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజలందరికీ గుర్తున్నాయని, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరిన్ని సంక్షేమ పథకాలను అందించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. 40యేళ్ల పాటు రాజకీయం చేసి 14యేళ్ళ సిఎంగా చేసిన చంద్రబాబు చేసిన ఒక్క సంక్షేమ కార్యక్రమమైనా ప్రజలకు గుర్తుందా అని ప్రశ్నించారు. అంతేకాక ఇచ్చిన హామీలను సైతం అమలు చేయకుండా అధికారం కోసం అన్ని పార్టీలను కలుపుకు పోతున్నారన్నారు. గతంలో ఇలాగే కలుపుకుపోయిన సందర్భంలో ఇచ్చిన హామీలు, రాష్ట్ర విభజన హామీలు, ప్రత్యేక హోదా అలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రానికి జరగాల్సిన సంక్షేమాన్ని అందజేయలేక పోయారన్నారు. 2019 ఎన్నిల్లో ప్రజలే ఆయనకు బుద్ధి చెప్పాలన్నారు. మళ్లీ 2024 పొత్తులు పెట్టుకుని ప్రజల్లోకి వస్తున్నారని, మళ్ళీ వారిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలెవ్వరూ లేరన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం నుండి ఉమ్మడి కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న ఆనం రామ నారాయణరెడ్డిని మంత్రిని చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి మరణిస్తే ఆయన కుటుంబానికి బాసటగా నిలవాల్సింది పోయి పార్టీ మారి జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారని, 2019లో మళ్లీ ఆయన పంచనే చేరి ఎంఎల్ఎ అయ్యారని, అప్పుడు చంద్రబాబును సైతం విమర్శించిన విషయం ప్రజలందరికీ తెలుసునన్నారు. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో మళ్లీ టిడిపి తరుపున పోటీ చేస్తూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని విమర్శిస్తున్నారని, ఇలా పార్టీలు మారినప్పుడల్లా ఆ పార్టీ నేతలను విమర్శిస్తూ పోయే వారిని ఆత్మకూరు ప్రజలెవ్వరూ విశ్వసించ వద్దని, మీ అందరి అభివృద్ధిని కాంక్షించే వారితో ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణప్రసాద్ రెడ్డి, బూదవాడ సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతకుమారిపై దాడి దారుణం

ప్రజాశక్తి-కావలి

ఏలూరులోని కండ్రికగూడెం రాజరాజేశ్వరి నగరలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ కార్యదర్శి అచ్యుత కుమారిపై అత్యంత హేయంగా రెడ్డి నాగరాజు దాడిచేసి సున్నిత శరీరభాగాలపై పిడిగుద్దులు గుద్ది, మోకాళ్ళతో తొక్కడం హత్యాయత్నం చేయడం, అత్యంత పాశవికమని, నిందితులను తక్షణం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సంఘటన రాష్ట్ర మహిళా కమిషన్ దృష్టికి వెళ్లగా చైర్‌పర్సన్ వెంకటలక్ష్మి బాధితురాలిని పరామర్శించడం మీడియా ద్వారా తెలిసిందని తెలిపారు. ఎన్నికల వేళ మహిళా అభ్యర్థులపై సోషల్ మీడియాలో వస్తున్న అసభ్యకర ట్రోలింగులతోపాటు, ఇలా ఒక పవిత్రాలయంలో బాధ్యతాయుత పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళలపై దాడులు, హత్యాయత్నాలు జరగడం ఏ రాజకీయ పార్టీకీ శ్రేయస్కరం కాదన్నారు. మహిళా ఓటర్లు ఏం చూసి ఆయా పార్టీలకు ఓటేస్తారన్నారు. మహిళలకు మానప్రాణ రక్షణలు కల్పించి, ఇలాంటి దుర్ఘటనలను నిరోధించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని కావలి ఉమెన్స్ ఫోర్స్ తరఫున సభ్యులుగా సి.శారద, టి.సుజాత, షేక్.ఫాతిమా, షేక్.నూర్జహాన్, అనూరాధ, రేష్మా తదితరులు డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఆదర్శప్రాయుడు కృష్ణమూర్తి

ప్రజాశక్తి-కోవూరు

ఉద్యోగరీత్యా ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలను తూ.చా. తప్పకుండా అమలు చేయడమే కాకుండా విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ ఎంతోమంది మన్ననలు పొందిన పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి అన్నారు. కోవూరులోని కళ్యాణ మండపంలో ఆదివారం పడుగుపాడు పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, బిల్‌కలెక్టర్ ఈశ్వరయ్యల ఉద్యోగ విరమణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణమూర్తి విధినిర్వహణలో ముందు సేవలందరి మన్ననలు పొందారన్నారు. ప్రభుత్వంలో చేసిన ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని అయితే పదవిలో ఎల్లలు నిలిచిపోతాయన్నారు. అటువంటి కోవకు కృష్ణమూర్తి ఈశ్వరయ్యలు అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయతీ కార్యదర్శుల శ్రీరామ అధినాగూర్కారా గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కాకర్ల సురేష్

'కాకర్ల' ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-వరికుంటపాడు

ముస్లిములకు అన్ని విధాలుగా మేలు చేసింది ఒక్క టిడిపియేనని ఉదయగిరి నియోజకవర్గం ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ అన్నారు. మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామ టిడిపి నాయకులు ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో ఆయన కలిసి పాల్గొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముస్లిముల అభివృద్ధి కోసం ఎంతో చేశారని తెలిపారు. దుల్హన్ పథకం ద్వారా మైనారిటీ యువతుల వివాహానికి చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నప్పుడు రూ.50వేలు అందించినట్లు గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చి లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి అధికారం వచ్చాక నిబంధనలు పెట్టి అందకుండా చేశారన్నారు. రంజాన్‌తోఫా సైతం ఈ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ముస్లిములు ఈ ఐదేళ్లలో జరిగిన పరిస్థితులను గమనించాలని కోరారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే ముస్లిం జీవితాలు బాగుపడతాయన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ముస్లిములకు తాను అండగా ఉంటానని తెలిపారు. ఎలాంటి ఆపద వచ్చినా ముందుంటానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, టిడిపి సీనియర్ నాయకులు చంద్ర వెంకయ్య, ఉమామహేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు నాయబ్‌రసూల్, తెలుగు యువత లక్ష్మీనారాయణ, బిసిసెల్ అధ్యక్షులు కొండల్ యాదవ్, ఎస్‌సిసెల్ అధ్యక్షులు తాతపూడి లాజర్, టిడిపి నాయకులు వై.మదన్మోహన్ రెడ్డి, పేరం సుధాకర్ రెడ్డి, నారెళ్ల రాజా, శ్రీకాంత్ యాదవ్, బాల గురువారెడ్డి, దేవరపోయిన మధు, పి.శ్రీనివాసులు, కె.వెంగయ్య, తోటల చెరువుపల్లి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



హామీలన్నీ అమలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో జగనన్న సంక్షేమాన్ని ప్రతి కుటుంబానికి చేరవేశామని, మేనిఫెస్టోలో తెలిపిన 99శాతం హామీలు అమలు చేశామని, రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరం సమిష్టిగా కష్టపడి పనిచేద్దామని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరులోని ఎంఎల్ఎ మేకపాటి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని 3, 17వ వార్డులకు చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు వైసిపిలో చేరారు. ఎంఎల్ఎ మేకపాటి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని టిడిపి బిజెపితో పొత్తు పెట్టుకున్న అనంతరం మైనారిటీలు వైసిపికి మద్దతు ప్రకటించడం చాలాచోట్ల అధికమైందన్నారు. సిఎఎ లాంటి వాటిని అమలు చేసిన బిజెపితో టిడిపి జతకట్టి అసంబద్ధత కూటమితో ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నారని, జగనన్న సంక్షేమం అందుకున్న ప్రతిఒక్కరూ వారికి బుద్ధి చెప్పాలని, రానున్న ఎన్నికలలో వైసిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిచైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, తారకనాథరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

రాష్ట్రంలో అన్ని వర్గాల పేదరిక నిర్మూలనే జగనన్న అజెండా అని, ప్రతిఒక్కరీ అభ్యున్నతి కోసం ఆయన పాటుపడుతున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 3, 4, 5వ వార్డులో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని ప్రచారానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి ప్రతి ఇంటికి వెళ్తూ వారిని సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకుని రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలంటూ కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి నాలుగున్నర ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకున్న ఒకేఒక వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. 5వ వార్డులో సంక్షేమాభివృద్ధి కోసం రూ.5.40 కోట్లను ప్రజలకు అందజేసిన జగనన్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.10లక్షల అభివృద్ధి నిధులను అందజేస్తామన్నారు. ఈ వార్డులోనే 55మంది జగనన్న లే అవుట్‌లో ఇంటి స్థలాలు మంజూరు చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో వార్డులో ప్రజలు సూచించిన మౌలిక సదుపాయాలన్నింటినీ తప్పకుండా పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మీ కోసం సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు 130సార్లు బటన్ నొక్కారని, రానున్న ఎన్నికల్లో ఆయన కోసం ప్రజలు రెండుసార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నక్కి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, తారక్‌నాథ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆనంద్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, స్థానిక కౌన్సిలర్ మహబూబ్ బాషా, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న కావ్యక్రిష్ణారెడ్డి

కావలి పట్టణ 24వ వార్డు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సచివాలయ కన్వీనర్ షేక్.హబీబ్ ఆదివారం హుస్సేన్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. కావలి పట్టణంలోని 18వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కావ్య క్రిష్ణారెడ్డిని కలిసి హబీబ్ తెలుగుదేశం పార్టీలో చేరారు. క్రిష్ణారెడ్డి ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

22వ వార్డుకు చెందిన షేక్ ఇమ్రాన్ చేరిక

కావలి పట్టణం 22వ వార్డుకు చెందిన షేక్ ఇమ్రాన్ తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. ఇటీవల వైసిపిలో చేరిన ఇమ్రాన్ 18వ వార్డు ఇన్‌ఛార్జి శానం హరి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఖాదర్ బాషా (ఇట్టు), మైనారిటీసెల్ పట్టణ అధ్యక్షులు రహీం ఆధ్వర్యంలో తిరిగి టిడిపిలో చేరారు. 18వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఉన్న టిడిపి – జనసేన అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ తన ప్రయాణం తెలుగుదేశం పార్టీతోనే అని, నా కుటుంబ సభ్యులు అంతా టిడిపిలోనే ఉన్నారని, కొంతమంది మాటల వలన వైసిపిలోకి వెళ్లడం జరిగిందన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు టిడిపిలోనే కొనసాగుతానని తెలిపారు.

రూ.4లక్షలు పట్టివేత

ప్రజాశక్తి-కోవూరు

మండంలోని ఇనమడుగు ఉన్నత పాఠశాల సమీపంలో ఎన్నికల నియామావళి ప్రకారం శనివారం రాత్రి కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తనిఖీలు నిర్వహిస్తుండగా.. ఆదిలక్ష్మి అనే మహిళ మోటార్ బైక్‌పై ప్రయాణిస్తూ రూ.4.10 లక్షలతో తనిఖీలో పట్టుబడింది. ఈ డబ్బుకు వారు ఎలాంటి ఆధారాలు చూపక పోవడంతో సదరు డబ్బులను ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ ట్రెజరీలో అప్పగించారు. ఈ మేరకు ఆయన వివరాలను వెల్లడించారు. పడుగుపాడు ప్రాంతంలో తనిఖీలు చేస్తుండగా గుణ్ణం తిరుపతయ్య అనే వ్యక్తి మోటార్ సైకిల్లో లక్ష రూపాయలు నగదు దొరికిందన్నారు. దానికి కూడా వారు ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో ఆ నగదును కూడా ట్రెజరీలో అప్పగించామని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం రూ.50వేలకు మించి నగదుతో వాహనాల్లో ప్రయాణిస్తుంటే వాటికి సంబంధించి పూర్తి ఆధారాలు ఉండాలన్నారు. లేనిపక్షంలో వాటిని సీజ్ చేసి ట్రెజరీలో అప్పగిస్తామన్నారు.



కావలిలో...

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో కూటమి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం 18, 23, 31 వార్డుల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగించారు. ఈ సందర్భంగా మహిళలు, ప్రజలు తమ ప్రాంతాల్లోని అనేక సమస్యలను క్రిష్ణారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వారందరికీ అభ్యర్థి వినయంగా సమాధానాలిచ్చారు. అయన మాట్లాడుతూ "ఎంఎల్‌ఏగా మీ ప్రతి సమస్య తీరుస్తా," వందడుగుల రోడ్డును ఫైర్ ఆఫీస్ రోడ్డుతో ఆర్‌అండ్‌బి ద్వారా అనుసంధానించి ట్రాఫిక్ సమస్య తీరుస్తానన్నారు. ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు, శాస్త్రీయ విధానంలో డ్రెయినేజీ, పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛ అభివృద్ధి యుత వెంగళ రావు నగర్ లక్ష్యం అంటూ ఆయన వెల్లడించారు. కావ్య క్రిష్ణారెడ్డికి మద్దతు తెలిపిన వైకుంఠపురం ప్రజలు కావలి అసెంబ్లీ కూటమి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డికి కావలి పట్టణంలోని వైకుంఠపురం ప్రజలు మద్దతు తెలిపారు. పెద్ద ఎత్తున విచ్చేసిన వైకుంఠపురం ప్రజలు క్రిష్ణారెడ్డిని కలసి తమ సమస్యలు తెలిపారు. నీటి సమస్య ఉందని, వర్షాకాలం అనపగుంట పొంగి ఇళ్లలోకి నీరు వస్తుందని, పెద్దపవని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పూర్తికాక ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా ఎంఎల్‌ఏగా ఉన్న ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, మరోసారి ఆయనకు ఓటు వేస్తే కావలి ఏమవుతుందో ఒకసారి ఆలోచించాలన్నారు. తనను ఎంఎల్‌ఏగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా గెలిపిస్తే కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానన్నారు. పెద్దపవని ఫ్లై ఓవర్ పూర్తి చేస్తామని, ప్రతి ఇంటికీ కొళాయి నీటిని అందిస్తానని, అనపగుంట నుండి ఇల్లు ముంపుకు గురికాకుండా కాంక్రీట్ వాల్ నిర్మిస్తానని తెలిపారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటే వచ్చే ప్రయోజనాలను వివరించారు. ఒక్క అవకాశం కల్పించాలని, ఆశీర్వదించాలని కోరారు. మద్దతు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా తన తండ్రి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా తన తల్లి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వారి కుమార్తె వేమిరెడ్డి నీలిమారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గుమ్మళ్లదిబ్బ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వీరిరువురిని రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఇప్పటివరకు తాము సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తామన్నారు. కార్యక్రమంలో ఆమెవెంట మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు నాఒకరాణి వెంకట్, గాదిరాజు సుధాకర్, డి.ప్రసాద్, హరి, మాజీ ఎంపిపి వెంకటరమణమ్మ, పన్నెం వెంకటేశ్వర్లు, సుధాకర్, శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి సుగుణమ్మ, చక్రవర్తి వంశీ, పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలున్నారు.



కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని కరటంపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి గ్యారెంటీ పథకాల కరపత్రాలను ఆదివారం టిడిపి నాయకులు పంపిణీ చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిలను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గార్లపాటి వేణుగోపాల్ నాయుడు, గ్రామసర్పంచ్ పూనుగుంట రేవతి, మాజీ సర్పంచ్ పఠాన్‌సాబ్జాన్, గ్రామ నాయకులు షేక్.ఖాజామొహిద్దీన్, షేక్.మహబూబ్ బాషా, షేక్.నజీర్, సుభహాని, హనీఫ్, పఠాన్ గౌస్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

భోజనం వితరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం జనతాపేట నివాసులు జి.నాగేంద్ర బాబు – స్పందన దంపతుల కుమార్తె చిన్నారి హేషిక వల్లి పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా కార్యాలయంలో ఆదివారం ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు భోజనం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు జి.నాగేంద్రబాబు – స్పందన, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి దాత జి.నాగేంద్ర బాబు మాట్లాడుతూ నేడు తమ కుమార్తె చిన్నారి హేషిక వల్లి మొదటి పుట్టినరోజును పేద పిల్లల మధ్య జరుపుకోవాలనే ఉద్దేశంతో నేడు సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు అన్నదానం చేసినట్లు తెలిపారు. ఇలాగే తమకుమార్తె పేరుపై ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తమకు ఈ అవకాశాన్ని కల్పించిన సంయుక్త సేవాసంస్థ వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ చిన్నారి హెన్షికవల్లి మొదటి పుట్టిన రోజును సంయుక్త సేవాసంస్థలో ఉన్న పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

భవిత కేంద్రానికి చేరిన ఫర్నిచర్

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఎస్‌సి ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రానికి ఫర్నిచర్, ఫిజియోథెరపీ పరికరాలు వచ్చాయని ఎంఇఒ–2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. స్వర్ణ టోల్ వే ప్రాజెక్టు లిమిటెడ్ ఆధ్వర్యంలో పరికరాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఫిజియోథెరపీ పరికరాలు వినికిడి, వికలాంగులకు విద్యార్థులకు ఉపయోగిస్తామన్నారు. కార్యక్రమంలో ఐఆర్‌పి ఉపాధ్యాయులు నరసింహ, బాల హరిత పాల్గొన్నారు.



వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - కావలి

ప్రవాస భారతీయులు బబ్బూరి సురేష్ తనయ బబ్బూరి చాతుర్య పుట్టినరోజు సందర్భంగా ఆదివారం "గీతామయి" వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గీతామయి ఓల్డేజ్ హోం చైర్మన్ పాండు మాట్లాడుతూ దూర తీరాల్లో ఉన్న బబ్బూరి సురేష్, కుటుంబ సభ్యులు అందరి సహకారంతో జన్మభూమిపై మమకారంతో వృద్ధులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. వారి తరపున శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి ఈ అభాగ్యులకు ఒకపూట భోజనం ఏర్పాటు చేసి బబ్బూరి సురేష్ తనయ చాతుర్యకు అభాగ్యులైన వృద్ధుల ఆశీస్సులు అందేలా చేయడం విశేషమన్నారు. పొన్నగంటి మాధవి తరచూ తమ ఆశ్రమానికి వస్తూ పలువురి సహకారంతో ఇక్కడి వృద్ధులకు భోజన వసతి కల్పిస్తూ తమ సహాయ సహకారాలు అందజేస్తున్నారని కొనియాడారు. బబ్బూరి సురేష్, కుటుంబం సభ్యులందరికీ భగవంతుని ఆశీస్సులు లభించాలని కోరారు. చాతుర్య పేరుతో కేక్ కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలని ఆకాంక్షించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

వెంకటాచలం :వెంకటాచలం సమీపంలో జాతీయ రహదారిపై రెండు రోడ్డు ప్రమాదాలు జరగ్గా నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు నుంచి గూడూరు వెళ్లే మార్గంలో శనివారం రాత్రి బైక్ కారు ఢీకొని బైక్ లో ఉన్న ముగ్గురు గాయపడ్డారు. ఆదివారం ఉదయం అదే మార్గంలో గూడూరు వైపు వెళ్తున్న లారీలు ఢీకొనడంతో ఒక లారీకి మాత్రం ముందు భాగం బాగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి రెండు ప్రమాదాలపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపిలో పలువురు చేరిక

తోటపల్లిగూడూరు :సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి తుడిచిపెట్టుకుపోయిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మం త్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని వరిగొండ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నెల్లిపూడి సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు మంత్రి కాకాణి వైసీపీలో చేరారు. మంత్రి మాట్లాడుతూ వైసిపి నుంచి టిడిపిలో చేరిన వారు కేవలం మూడు రోజుల వ్యవధిలోనే సోమిరె డ్డి చంద్రమోహన్ రెడ్డిని భరించలేక తిరిగి వైసీపీలో చేరుతున్నారన్నారు. సోమిరెడ్డి పోటీ చేసేది గెలుపు కోసం కాదని.. చందాలు దండుకోవడం కోసమేనని గోవర్ధన్ రె డ్డి ఏద్దేవా చేశారు. చంద్రమోహన్ రెడ్డిపై వ్యవహార శైలి ని తట్టుకోలేక స్వంత తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అసంతప్తిని వెళ్ళగక్కుతున్నారని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో సోమిరెడ్డికి సర్వేపల్లిలో 2019 ఎన్నికలలో వచ్చిన ఓట్లలో సగం ఓట్లు కూడా వ చ్చే పరిస్థితి కనిపించడం లేదని మంత్రి తెలిపారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక



నెల్లూరు రూరల్లో ..

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

రాష్ట్రం అభివద్ధి చెందాలన్నా, సంక్షేమ ఫలాలు ఇంటింటికి చేరాలన్న, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న, పేదలకు నాణ్యమైన ఇల్లు కట్టించి ఇవ్వాలన్న చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అందుకే ప్రజలు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీ నేతలతో పాటు వివిధ డివిజన్లో నుంచి భారీగా టిడిపిలో ఆదివారం నెల్లూరు రూరల్ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో చేరారు.రాబోయే ఎన్నికల్లో గెలిచేది తెలుగుదేశం, జనసేన,బీజేపీ కూటమేనన్నారు. నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.నెల్లూరు రూరల్ లో వాడ వాడలా టీడీపీ జెండా ఎగురుతుందన్నారు.నెల్లూరు రురల్ లో టీడీపీ జనసేన బీజేపీ కూటమి చరిత్ర సష్టించే మెజారిటీతో గెలవబోతుందన్నారు. క్లస్టర్ ఇంచార్జి అల్లాభక్షు, బూడిద పురుషోత్తం యాదవ్ పాల్గొన్నారు.

వెంకటాచలం :మండలంలోని కాకుటూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పచ్చబట్ల శ్రీధర్, కుంచె సిద్ధలయ్య, యామల సుధాకర్, దొడ్డక కిషోర్, కుంచె చంద్రశేఖర్ తదితరులు కలిసి సోమిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరిని ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా టిడిపిలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ సర్వేపల్లిలో 1994,1999 నాటి పరిస్థితులు పునరావృతం అవుతాయన్నారు. తన గెలుపు ఎవరు అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. గుమ్మడి రాజా యాదవ్, డబ్బుగుంట సురేంద్ర,మళ్లీ కష్ణయ్య ఆత్మకూరు వెంకయ్య ఉన్నారు.



చనిపోయిన రొయ్యలు

రొయ్యల చెరువుల్లో విషగుళికలు

- రూ. 20 లక్షలు నష్టం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

గుర్తు తెలియని వ్యక్తులు రొయ్యల చెరువుల్లో విషగుళికలు కలిపిన ఘటనలో సుమారు రూ. 20 లక్షల నష్టం వాటిల్లిన ఉదంతమిది. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా వున్నాయి. మండలం కోడూరు పంచాయతీ, నెల్లిమిట్ట కండ్రిగ కు,చెందిన తమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు, మండపం పంచాయతీ, చంద్రశేఖరపురం గ్రామంలో 10 ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నాడు. ఈ నెల 30న అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రొయ్యలు గుంటలలో విష ప్రయోగం చేసినట్లు బాధితుడు వెంకటేశ్వర్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. విషప్రయోగం జరిగిన రెండు ఎకరాల గుంటలోని రొయ్యలు మృతిచెందాయి. దాంతో దాదాపుగా 20 లక్షల రూపాయలు నష్టం జరిగినట్లు బాధితుడు వెంకటేశ్వర్లు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-దగదర్తి

దగదర్తి మండలంలో ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఒక ఎంఎల్ఎ స్వయంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దగదర్తి బస్టాండ్ వద్ద ర్యాలీలో నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, కావలి ఎంఎల్ఎ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బీద మస్తాన్ రావు ప్రసంగించారు. స్థానిక నాయకులు తాళ్ళూరి ప్రసాద్ నాయుడు, మహేష్ నాయుడు, అనిల్ రెడ్డి, గోగులపల్లి వెంకయ్య, హరిరెడ్డి, దండ కృష్ణారెడ్డి, నీలం సాయి, మన్నెమాల సుకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-సంగం : మండలంలోని జెండాదిబ్బ గ్రామంలో సహారా ఎడ్యుకేషన్ రూరల్ సొసైటీ వారు దాతల సహకారంతో రంజాన్ సందర్భంగా ఆదివారం ముస్లిం మహిళలకు దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎస్దాని భాషా 200మంది ముస్లిం మహిళలకు దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో వారు మరెన్నో సేవలు చేయాలని కోరారు.

క్లూస్ టీం దర్యాప్తు

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలోని బీసీ కాలనీలో 27న జరిగిన దొంగతనం కేసులో భాగంగా ఆదివారం క్లూస్ టీం వచ్చి దర్యాప్తు చేపట్టింది. వివరాల మేరకు.. ఆలవారు పుష్పలత ఆలవారు కుమార్ వారి కుమార్తె వివాహానికై ఏలూరు ద్వారక తిరుమలలో వరుడు గ్రామంలో 27వ తేదీ పెళ్లి అయింది. తిరిగి 31వ తేదీ అల్లూరు వారి స్వగృహానికి చేరుకోగా ఇంటి తలుపులు మెయిన్ డోర్ పగులగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి ఉండడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 13సవర్లు బంగారం, రూ.50వేల నగదు దొంగతనానికి గురైనట్లు కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేయడంతో క్లూస్ టీం చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



'కావలి'ని అభివృద్ధి చేస్తా..

ప్రజాశక్తి-కావలి

తాను పుట్టిన కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకునేందుకే రాజకీయాల్లోకి వచ్చానని స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక విట్స్ కళాశాల సమీపంలో ఉన్న గ్రౌండ్స్‌లో కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ మార్నింగ్ వాక్‌లో వాకర్స్‌ను కలుసుకుని తనకు ఎన్నికల్లో సహకరించి గెలిపించాలని కోరారు. గ్రౌండ్స్‌లో వాకింగ్ చేస్తున్న ప్రతిఒక్కరూ సుధాకర్‌ను ఆప్యాయంగా పలకరిస్తూ.. పార్టీలకు అతీతంగా పసుపులేటికి మద్దతు పలుకుతున్నామని తెలిపారు. గడిచిన పదేళ్లుగా నియోజకవర్గంలో పసుపులేటి సుధాకర్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులను వాకర్స్ కొనియాడారు. ఖచ్చితంగా ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుధాకర్‌ను గెలిపిస్తామని పలువురు వాకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి ఓటరు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. గ్రామగ్రామాన సొంత నిధులతో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుంచుకోవాలని, స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న తనకు సహకరించాలని కోరారు. రూ.150కోట్ల సొంత నిధులతో తాను రూపొందించిన మేనిఫెస్టోని గెలిచిన వెంటనే అమలు చేస్తానని వెల్లడించారు. కావలి నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శప్రాయంగా అభివృద్ధి చేసి చూపిస్తానని, విద్య, వైద్యం, ఉపాధి, రైతాంగానికి పెద్దపీట వేసి వారికి అన్ని విధాలా చేదోడు, వాదోడుగా ఉంటామని వెల్లడించారు. సుదూర తీర ప్రాంతమైన కావలి నియోజక వర్గంలో కొత్తకొత్త పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు పూర్తిస్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని వెల్లడించారు. ఇప్పటివరకు రాజకీయ పార్టీలను చూశారని, స్వతంత్ర అభ్యర్థిగా తనను గెలిపించి నియోజకవర్గంలో అభివృద్ధికి అందరం కలిసి అడుగులు వేద్దామని సుధాకర్ కావలి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

పలుచోట్ల ఈస్టర్ వేడుకలు



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గ క్రిస్టియన్ సోదరులకు వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నియోజకవర్గంలోని పలు చేర్చిలో జరిగే ప్రత్యేక ప్రార్ధనకు ఆయన పాల్గొన్నారు. ఏసుప్రభువును సిలువ వేసిన రోజు శుక్రవారం గుడ్ ఫ్రైడే నుంచి ఉపవాసం ఉన్న వారందరూ తమ ఉపవాసాలను ముగించి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నా ప్రతి ఒక్కరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రపంచ శాంతి కోసం ప్రాణత్యాగం చేసిన ఆయన మానవాళికి ఆదర్శప్రాయుడని చేర్చి ఫాదర్లు తమ సందేశాన్ని భకులకు వినిపించారు. కార్యక్రమంలో ఎంపిపి మూలే పద్మజా వినయ్‌రెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు మూలే సుబ్బారెడ్డి, ఆక్కుల రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నల్లిపోగు ప్రసాద్, నాయకులు సలీం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల, అనంతసాగరం, చిలకలమర్రి, మంగుపల్లె, రేవూరు గ్రామాలలో ఆదివారం ఈస్టర్ డేను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తొలిత భక్తులు క్రైస్తవ గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా దైవ సేవకులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు సిలువ వేసిన రోజు నుంచి మూడో రోజు ఆదివారం మరణాన్ని జయించి సమాధుల్లో నుంచి తిరిగి లేచిన రోజునే ఈస్టర్ డే భక్తులకు వ్యాఖ్యానించారు. అనంతరం ప్రార్ధనా మందిరాల్లో దైవ సేవకులు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : యేసుక్రీస్తు పునరుత్థాన ఈస్టర్ పండుగ వేడుకలను మండలంలోని క్రైస్తవులు ఆదివారం ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచానికి శాంతి, ప్రేమ బోధించిన యేసుక్రీస్తును శిలువ వేయడాన్ని శుక్రవారం గుడ్ ఫ్రైడే గా బాధా తప్త హృదయాలతో జరుపుకున్న క్రైస్తవులు క్రీస్తు సమాధి నుండి మూడు రోజులు తర్వాత పునరుత్థానం పొందిన ఈస్టర్ను అత్యంత భక్తిశ్రద్ధలుతో జరుపుకున్నారు. ఒకరినొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ప్రజాశక్తి -తోటపల్లి గూడూరు

మండలంలో ఆదివారం ఈస్టర్ వే డుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఫెలోషిప్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ కన్వీనర్, పాస్టర్ కుందవరం బాబి ఇమ్మానుయేల్ అధ్యక్షతన ఇస్కపాలెం, తోటపల్లిగూడూరు, తోటపల్లి, వరిగొండ, రావూరు వారికండ్రిగ, కామాక్షినగర్, డక్కిలివారిపాలెం, మాచర్ల వారిపాలెం, ఈదూరు, చంద్రశేఖర్ పురం, పైనంపురం తదితర గ్రామాల్లోని చర్చిల్లో ఈస్టర్ పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇస్కపా లెం సెంటర్లోని క్రైస్తవ ఆరాధన మందిరం (ప్రకాశించు దీపం)లో బాబి ఇమ్మానుయేల్ యేసుక్రీస్తు సిలువలో చేసిన ప్రార్థన గురించి ప్రసంగించారు. దేవుడైన యేసు క్రీస్తు పాపుల రక్షణ కోసం సిలువలో తన ప్రాణాన్ని పెట్టి, మరణించి, సమాధి చేయబడి, మూడవ నాడు తిరిగి సజీవుడై లేవడమే ఈస్టర్ పర్వదినం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. సర్వమానవాళి పాప పరిహారం కోసం యేసు క్రీస్తు సిలువలో మరణించి తిరిగి లేచాడని పాస్టర్ ఇ మ్మానుయేల్ ఉద్బోధించారు. యేసుక్రీస్తు చూపిన శాం తి, ప్రేమ, క్షమాపణ, కరుణ గుణాలను క్రైస్తవులు పోలి నడుచుకోవాలని సూచించారు. ప్రసంగం అనంతరం ప్ర త్యేక ఆరాధన చేశారు. ఈస్టర్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈస్టర్ వేడుకలకు హాజరైన వారికి విందుభో జనం ఏర్పాటు చేశారు. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరిం చుకొని చర్చిలు క్రైస్తవులతో కిక్కిరిసిపోయాయి.